**కథ**

''ఏరా కంటికి ుసయిపోయావు? మీ అమ్మ రావద్దందా?'' అనడిగింది యశోదమ్మ తనకు మనవడి మీద వు కోపమంతా మర్చిపోతూ. మనవడిని చూడగానే తనకు పె కోడలి మీద వున్న కోపమంతా పొంగుకొచ్చింది ముసలమ్మకు.

''ఆవిడ సంగతెత్తకు బామ్మా, నాకు వళ్ళు ండుకుపోతోంది'' అన్నాడు రాజారావు, బామ్మ పక్కన మంచం ప కూర్చుంటూ.

యశోదమ్మకు ఆత్మ శాంతించినట్లయింది, మనవడు ల్లిమీద ద్వేషం వ్యక్తపరిచాక.

''ఏమయిందిరా!'' అని అడిగింది.

''అది లేచిపోయింది. దాన్నెట్లా కొంపకు తీసుకు ాలా అని నేనేడుస్తుంటే, నేనేదో దానికన్యాయం చేసినట్టు ఈవిడ నన్ను సాధిస్తోంది అన్నాడు రాజారావు.

నిజానికి అతని కడుపు ఉడికిపోతోంది. భార్య రేఖ మాట కాదని పుట్టింటికి వెళ్ళిపోయింది. రేఖకీ ఆమె తల్లిదండ్రులకూ నచ్చచెప్పి, భార్యను ఇంటికి తీసుకు వస్తుందేమోనని తల్లిని తీసుకుని మామగారింటికెళ్ళాడు రాజారావు. అక్కడ భార్య అతన్ని దులిపేసింది. అక్కడ కోడల్తో ఏమీ మాట్లాడలేక ఇంటికొచ్చిన రుక్మిణమ్మ,

# మగమహారాజు

''ఆ పిల్లకూ నీకూ పడటం లేదు. నాలుగురో ాగు, ఇంతలో ఏం కొంప మునుకుపోయిందీ? ఆ పిల్లనీ ఆలోచించుకోనివ్వు. ఆడపిల్లా కావాలని సంసారం కూలదోసుకోదు'' అని రాజారావుకు బుద్ధులు చెప్పిం

''అది ఫస్టు తారీకుకల్లా రాకపోతే నేను భ్ర ట్టిపోతానే. దాని జీతంతోనే సంసారం గడవాలి'' అన్నాడు రాజారావు అక్కడికీ.

''అవును. ఆ మాటా అడిగింది కదా! నీకు బుద్ధి దురా. ఆ పిల్ల సంపాదనంతా పైసా చేతిలో లేకుండా వడికేసుకుంటావా? ఉద్యోగ చేస్తూ నలుగురిలో తిరిగే పిల్ల చేతిలో పైసా లేకుండా ఎలా బతుకుతుందనుకున్నా'' అంది తల్లి.

''నా కోసం చేస్తున్నానా ఇదంతా? రేపు తనే సుఖ ుతుంది త్వరలో ఇల్లు స్వంతమైతే. ముందుచూపుతోనే సగం జీతం నా ప్రావిడెం ఫండులో వేస్తున్నాను. సగం ఫ్లాటు లోను కడుతున్నాను. ఇల్లు గడవాలంటే దా తమే ఆధారం. అది డబ్బివ్వకుండా పుట్టింట్లో వెళ్ళి కూర్చుంటే ఎట్లా?''

''ఇంక మాట్లాడకు. ఇవాల్టి బతుకు అధ్వాన చేసి, రేపటి బతుకులో ఏదో స్వర్గం చూపిస్తానంటావు!'' అంది తల్లి, అతనితో వ ్లాడటం ఇష్టం లేనట్టు ఇంట్లోకి వెళ్ళిపోతూ.

తనిలా భార్య 'లేచిపోయి' కష్టాల్లో వుంటే ఏమ ం పట్టించుకోకుండా కోడలివైపే మాట్లాడే తల్లి అంటే అతనికసహ్యమేసింది. పైగా ం రేఖనేమన్నాడు. పక్కలోకి రాని భార్యను ఏ భర్త మాత్రం భరించగలడు? అందుక తనేదో కోపంగా మాట్లాడితే వెళ్ళిపోవటమేనా? రేఖ పుట్టింటికి వెళ్ళిపోయాక, ఆ రోజులూ తాను తల్లి ఇంట్లోనే భోజనం చేశాడు. ప్రతి నెలా ఇచ్చే రెండువేలుకాక నకు అన్నం పెట్టినందుకు మరో వెయ్యి ఇవ్వమంటోంది తల్లి. కొడుక్కు అన్నం పె డబ్బు వసూలు చేసే తల్లి పట్ల తనకు కోపం కలగటంలో అన్యాయమేం లేదనుక ్నాడు రాజారావు. రేఖను ఇంటికి తెచ్చుకోవాలి. తల్లి రుక్మిణమ్మ తన వల్లకాదని షె డి చెయ్యి చూపెట్టింది. అందుకే అతను బామ్మ దగ్గరికి వచ్చాడు.

''ఎవరు, నీ పెళ్ళామేనా లేచిపోయింది. నా తెల్సురా. పెళ్ళప్పుడే దాని విరగబాటు చూసి నేనప్పుడే అనుకున్నాను. మీ అమ ంటిదే ఇదీ అని'' అంది యశోదమ్మ.

''లేచిపోవటమంటే లేచిపోవటం కాదే. నా మీద అలిగి పుట్టింటికి వెళ్ళిపోయింది'' అన్నాడు వివరిస్తూ రాజారావు.

''అదేం మాయరోగంరా దానికి? జుట్టు పట్టుకు లాక్కు రాకపోయావా దాన్ని?''

''అందుకే మొన్నీమధ్య అమ్మను తీసుకుని వాళ్ళింటికి వెళ్ళాను. మా ఆవిడకీ, మా మామకీ, అత్తకీ నచ్చచెప్పి కోడల్ని ఇంటికి తీసుకు వస్తుందనుకున్నాను. రేఖ నా మీద ఇంతెత్తున ఎగిరిపడింది. నేను దాన్ని డబ్బు సంపాదించే యంత్రంలా చూస్తున్నానంట. దాన్ని పైసా తన అవసరానికి వాడుకోనివ్వటం లేదట. నా దగ్గర బతకటం కష్టంట, చావటం కష్టంట, తను మౌనంగా వున్నా నేను భరించలేనుట, మాట్లాడినా సహించలేనుట. నా ఇల్లు జైలట. అమ్మో! ఎన్ని మాటలన్నదనీ, నా ఇల్లయితే దాని తాటవలిచేవాడిని.''

''మా నాయనే, మా బాబే. నిన్ను ఇన్ని మాటలన్నాక మీ అమ్మేం నోరు విప్పలేదా?''

''మా అమ్మకు నోరు పడిపోయింది. పైగా నన్నే తిట్టిపోసింది.''

''ఆ వంశమే అంతరా. అయిన వాళ్ళకు ఆకుల్లోనూ, కానివాళ్ళకు కంచాల్లోనూ పెట్టేబాపతు.''

''ఇంక అమ్మవల్ల కాదే బామ్మా, నువ్వే నాకు సాయం చెయ్యాలి. అందుకే నీ దగ్గరికి వచ్చాను.''

''ఏం చెయ్యాలో చెప్పరా నాన్నా. నేను బతికున్నదెందుకు? ఇప్పుడు నేనెవ్వరికీ పనికిరాకుండా పోయానుగానీ, మీ తాత బతికున్నరోజుల్లో ఎంతమందికెంత సాయం చెయ్యలేదు.''

''దాన్ని మనింటికి తీసుకురావాలే'' అన్నాడు రాజారావు.

''లేచిపోయిన దాన్ని ఇంటికి తెచ్చుకోటమెందుకురా వాజమ్మా. దాని చుట్టూ తిరిగితే మనం అలుసయిపోమూ? పట్టనట్టు వుండు, అదే దిమ్మతిరిగి వస్తుంది.''

''అదేంటే బామ్మా, అమ్మ చెప్పినట్టే నువ్వూ చెప్తున్నావు.''

రాజారావుకు బామ్మనెలా ప్రసన్నం చేసుకోవాలో తెల్సు. కోడలు ఎడ్డెమంటే తెడ్డెమనే రకం బామ్మ.

''చుంచుమొహంది. మీ అమ్మ సంగతి నాకు చెప్పకు.''

అప్పుడు చెప్పకు వచ్చాడు రాజారావు రేఖ ఇంటికి రాకపోతే తానెంత భ్రష్టుపట్టిపోతాడో, అప్పుల పాలవుతాడో అని. చివరికి ఇంకో మాట కూడా చేర్చాడు. ''అమ్మ నన్ను పీనాసి వెధవ అంటుంది. మన డబ్బు మనం జాగ్రత్తగా ఖర్చుపెట్టకపోతే ఎట్లాగే బామ్మా! పైగా ఈ నెల రోజులు నేను తన ఇంట్లో భోజనం చేసినందుకు అదనంగా వెయ్యి రూపాయలు ఇమ్మంటోంది. చూడు ఎంత అన్యాయమో!''

''ఛ, ఛ దాని సంగతెత్తకు. నాకు వళ్ళు మండిపోతోంది. కొడుక్కి అన్నం పెట్టి డబ్బడగటానికి అది హోటలా? పైగా అది మీ నాయన సంపాదన. వాడు చచ్చి కూడా మీకు అన్నం పెట్టిపోయాడు.''

''నాన్న పోయినప్పుడు నిన్ను చిన్నాయన వాళ్ళింటికి పంపటంలో నా పాత్రేం లేదే బామ్మా. కొడుకు పోయాక ఆవిడ మన ఇంట్లో వుండాల్సిన అవసరం లేదన్నది అమ్మ. పైగా నాచేత ఎన్ని మాటలు అన్పించిందనీ, తల్చుకుంటేనే నాకు సిగ్గుగా వుంది.''

''మా నాయనే, మా బాబే, నేనంటే అది కళ్ళల్లో నిప్పులు పోసుకుంటుందిరా బాబూ''

''మరేం చేద్దామే బామ్మా?''

''పద, ఆ పిల్ల సంగతేదో నేను తేలుస్తా. వాళ్ళ నాయన్నీ, అమ్మనీ యూడించి వదలిపెడ్తాను. ఎలా వాళ్ళు పిల్లను కాపురానికి పంపరో తేలుస్తాను'' అంది యశోదమ్మ కర్రపట్టుకు మంచంలో నుండి లేస్తూ.

యశోదమ్మ పెద్దకొడుకు గోపాలకృష్ణారావు బతికివున్నంత కాలం అతని దగ్గరే



వుంది.

అత్తకూ కోడలుకూ

క్షణం పడేది కాదు. తనకి ఇష్టం కానిది ఏ(
జరిగినా అందుకు కారణం కోడలే కారణం
మడీ, ఆచారం. నిప్పులు కడుక్కునే ఛాందస(
మీద గయ్యిన లేచేది యశోదమ్మ. కోడల్ని
అక్కరలేదు. రుక్మిణమ్మకు అత్తగార్ని ఎదిరిం
లేనప్పుడు సన్నాయి నొక్కులు నొక్కేది. దాంత

ఓ చిన్న ఉదాహరణ ఇస్తే అత్తాకోడలి సం
వుతుంది. ఓసారి, దొడ్లో బావి పక్కన కూర్చు
అటుగా వచ్చిన ఓ కుక్క, ముసలమ్మని చ
రాసుకుంటూ పక్కనున్న పిట్టగోడపైకి గెంతి
కుక్క ముట్టుకున్నందువల్ల మైలపడిపోయిం
మొదలంటా జపం చేయాలి. 'ఇంతకూ కోడ
న్నట్టు' అటుగా కుక్కని ఉసిగొల్పుతోంద

ని ఆమె భావించేది. యశోదమ్మకు
అందులో ఏ పొరపాటు దొర్లినా కోడలి
ంచటానికి ఆమెకు కారణం కూడా
అనగల ధైర్యం వుండేది కాదు. పట్ట
యశోదమ్మ పేట్రేగిపోయేది.
ంధబాంధవ్యాలెలా వుండేవో మీకర్థమ
జపం చేసుకుంటోంది యశోదమ్మ.
పలకరించిపోదామనుకుని, ఆమెని
. యశోదమ్మకు జపం భగ్నమైంది.
వచ్చినట్టు మళ్ళీ స్నానం చేసి, మళ్ళీ
ం చేస్తు
''నీకేం

**కాకాని చక్రపాణి**

పోయేంకా
లమే? మూలన కూర్చుని జపం చేసుకుంటున్నదాన్ని తాకి చచ్చావ్? మా కోడలు సన్నాసి నా జపం తగలెట్టమని నిన్ను ఉసిగొల్పిందేటే? నీ ముఖంమండా, నీకెప్పుడు చావు వస్తుందే!'' అని కుక్కని దీవిస్తూ దాన్ని అదిలించింది.

కుక్క ఆమె వంక ఓ క్షణం నాలిక జాపుకుని చూసి, 'ఇవాళ ముసలమ్మ మూడ్ బాగున్నట్లు లేదు' అనుకుని పక్కింట్లోకి గెంతి వెళ్ళిపోయింది.

వంటింట్లో వున్న రుక్మిణమ్మకు ఆ మాటలు వినపడ్డాయి. సమాధానంగా, ''మనుషులే నేను చెప్పినట్టు వింటం లేదు. ఇంక కుక్కని ఉసిగొల్పటం కూడానా, నా బతుక్కి'' అంది, 'కుక్క' అనే మాటను వత్తిపలుకుతూ. కుక్క అత్త అనే ఆమె మనోభావం, ఆపైన ఆమెను ఉసిగొల్పటం కూడానా అన్నది అంతరార్థం.

కోడలి భావం గ్రహించిన అత్త ఇంక పేట్రేగిపోయింది.

''నన్ను కుక్కంటావుటే ఈడుపుకాళ్ళ మొహందానా! నువ్వు కుక్క, మీ నాయన గజ్జి కుక్క, మీ అమ్మ తంపులమారి కుక్క..'' అంటూ మొదలెట్టింది ముసలమ్మ.

''నన్నేమన్నా పడ్తాను. మా నాన్ననీ, అమ్మనీ ౕ ఁనకండి. పురుగులపడిపోతారు'' అంది రుక్మిణమ్మ వంట గదిలోనుండే.

''నేను పురుగులబడిపోవాలా? నీ శ్రాద్ధం పెౕ సిన్నా యములోడు ఎత్తుకుపోవ. మీ నాయన్నీ, అమ్మనేమిటి? అటు ఏడు తరాౕ ఇటు ఏడు తరాల్నీ అంటాను. కొంపలో కాస్తంత ప్రశాంతంగా జపం చేసుకునే ౕకాశమన్నాలేదయ్యే. మీ వాళ్ళకు పొద్దున లేస్తే కూటి యావ తప్ప దేవుడా, పూజా ౕట్టుబండలా? తెల్సుకోలేక నిన్ను తెచ్చుకున్నందుకు నాకు మాబాగా శాస్తి అయింౕ

''నోరు తెరిస్తే చాలు అశుద్ధం. ఆపైన పూజ ౕ కూడాను'' అని చిన్నగా గొణుక్కుంది కోడలు.

యశోదమ్మకు వినికిడి తక్కువగానీ, కోడలు ౕత సన్నగా గొణుక్కున్నా వినపడుతుంది.

''ఒరేవ్ ఎక్కడ చచ్చావురోయ్, నన్ను చూసి ౕళ్లల్లో నిప్పులు పోసుకుంటోంది నీ పెళ్ళాం. వాజెమ్మ, పెళ్ళాం నోరు మూయించలేౕ ౕవట. తల్లి అల్లం, పెళ్ళాం బెల్లం అని ఊర్కెనే అన్నారా?'' అంటూ లేచి, కుౕ ౕతాకినందుకు మైలపడింది కనుక బావిలో బొక్కెనతో నీళ్ళు చేదుకుంటూ, స్నానం ౕ ౕస్తా రచ్చసాగింది యశోదమ్మ.

బక్కెట్లో నీళ్ళు నెత్తిన చిలకరించుకుంటూ, ' ౕపవిత్రః పవిత్రోవా'' అనుకుంటూ ''నంగి వెధవ, తల్లిని ఏమన్నా పట్టదు వాడికి'' ౕది.

ఈ గోల విని గోపాలకృష్ణారావు దొడ్లోకొచ్చాడు. ౕమయిందే అమ్మా!'' అనుకుంటూ.

''సర్వావస్థాంగ తోపినా'' అనుకుంటూ, ''ౕ ౕ పురుగులడిపోవాలట. నేను ఛస్తే నీ పెళ్ళాం కళ్ళు చల్లబడతాయి'' అని ఫిర్యాదు ౕసింది యశోదమ్మ.

''నీకేం మాయరోగమే. అమ్మనెందుకు తి ౕవట?'' అనడిగాడు గోపాలకృష్ణారావు భార్యని.

''నేనేం ఆవిడని అన్లేదు. కుక్క ముట్టుకుంౕ ౕాదా తప్పు!'' అంది రుక్మిణమ్మ.

''యస్మరేత్ పుండరీకాక్షం, నంగనాచి, కుౕ ౕ ఉసిగొల్పి...'సబాహ్యాభ్యాం తరః శుచిః' అనుకుంటూ గంగాస్నానం పూర్తి చేసి, ౕ ౕత్రోదకం చల్లుకుని శుచియై ''దీనమ్మకడుపుమాడ, నేను మళ్ళీ మళ్ళీ స్నానం చేౕ ౕస్తే దాని కడుపు చల్లబడుతుంది. ఒరే నాయనా, నేనీ కొంపలో క్షణం వుండలేను. ౕన్నెక్కడకయినా పంపెయ్యి. నేను నీ పెళ్ళాం చేతిలో బతకలేను'' అంది మళ్ళీ జపౕ ౕయటానికి పీటమీద కూర్చుంటూ.

''మీరు కాదు, నేను చావాలని చూస్తున్నాౕ మీరు! నా శని ఎప్పుడు విరగడవుతుందోనని..''

భార్య మాటలు పూర్తికాకుండానే వచ్చి గోౕ ౕలకృష్ణారావు ఆమె జుట్టు పట్టుకుని వీపుమీద రెండు పిడిగుద్దులు గుద్దాడు. ''నోౕ మూసుకు పడివుండు. వాగావంటే ప్రాణం తీస్తాను. మా అమ్మంటే పడక ఛస్తున్నాౕ అని ఎప్పట్లాగే సమస్యా పరిష్కారం చేసి వీధిలోకెళ్ళిపోయాడు.

రుక్మిణమ్మ ఏడుస్తూ వంటింట్లో కూలబడౕ ౕయింది. యశోదమ్మ ప్రశాంతంగా జపం కొనసాగించింది.

అలా తల్లిని కనిపెట్టుకుని వుండే గోపాలకౕ ౕరావు చనిపోయాక, యశోదమ్మ ఆ ఇంట్లో ఉండలేకపోయింది. రుక్మిణమ్మ అత్తగాౕ భారమని ఎప్పుడూ భావించలేదు. తన జీవితపు చేదులో ఆమె కూడా ఒక భాగమనే ఆమె భావించింది. అయితే, తండ్రిపోయాక బామ్మను పోషించాల్సిన బాధ్యత తమది కాదని అనుకున్నాడు రాజారావు. దినవారాల్లోనే పినతండ్రి వేణుమాధవరావుతో పేచీ పెట్టాడు.

''బామ్మను పోషించాల్సిన బాధ్యత ఇంక మాకు లేదు. ఇన్నేళ్ళూ నాన్న వున్నాడు కనుక మేమేం మాట్లాడలేదు. నువ్వు బామ్మను నీతో తీసుకెళ్ళు, బాబాయ్'' అన్నాడు.

''ఆవిడ ఇక్కడే వుంటానంటోందిరా. పైగా మీ పిన్నికీ ఆవిడకూ పడదు'' అన్నాడు వేణుమాధవరావు.

''ఇక్కడ అమ్మతో పడిచచ్చిందా? ఆమె నోటినెవరూ భరించలేరు. నాన్నతో సమానంగా నువ్వూ ఆస్తి పంచుకున్నావు. అట్లాగే మా వంతు అయిపోయింది కనుక, నువ్వు ఆవిడని తీసుకెళ్ళు''

''నువ్వంత ఖచ్చితంగా చెప్పాల్సిన పనేం లేదు. మా అమ్మ నాకేం బరువుగాదు'' అన్నాడు వేణుమాధవరావు.

''మరింకేం. మంచిది.

యశోదమ్మకు చిన్నకొడుకు ఇంటికి వెళ్ళటం ఇష్టం లేదు. చిన్నకోడలు సరోజ స్వయానా మేనకోడలే. ఆమెకు తగిన ఉజ్జీ. అక్కడ కోడలు పుట్టింటి వాళ్ళని కూడా ఏమనటానికీ వీల్లేదు, వాళ్ళు తన పుట్టింటి వాళ్ళూ కావటం వల్ల. ఆపైన వేణుమాధవరావు అన్నలాగా తల్లి చెప్పినట్టు విని నడుచుకునే వ్యక్తికాడు. యశోదమ్మకు చిన్నకొడుకు ఇంటికి వెళ్ళ ఇష్టపడకపోవటానికి మరో కారణం- పెద్దకొడుకు ఇంట్లో వుండటం అలవాటయిపోవటం. అయితే, మనవడి దగ్గర ఆమె ఆటలు సాగలేదు. చిన్నకొడుకు ఇంటికి వెళ్ళిపోవాల్సి వచ్చింది. అయితే, తను ఆ ఇంటి నుంచి వెళ్ళిపోవటానికి కారణం రాజారావే అయినా, తన పెద్దకోడలే కొడుకు చేత తన్ను బయటికి పంపించేట్టు చేసిందని యశోదమ్మ భావించింది.

నాయనమ్మ భరోసా ఇచ్చాక రాజారావు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. అతనికి బామ్మ సంగతి బాగా తెల్సు. తల్లిలా నాన్నుడు బేరం మనిషి కాదామె. అటో ఇటో తేల్చిపారేస్తుంది. కనుక రాజారావు నాయనమ్మను తీసుకుని సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో మామగారింటికి వెళ్ళాడు. అక్కడికెళ్ళేటప్పటికి రేఖ, రామారావు, అరుంధతి టీవీ చూస్తున్నారు. అల్లుడినీ, అతని నాయనమ్మనీ చూసి రామారావు టీవీ కట్టేశాడు.

''రండి బామ్మగారూ, చాలా దూరం వచ్చారు. సంతోషం.'' అన్నాడు రామారావు.

'' నీ సంతోషం చట్టుబండలయినట్లే వుంది. లేవయ్యా! కూతుర్ని కాపురానికి పంపించకుండా ఇంట్లో పెట్టుకుంటే ఏమన్నమాటా?'' అంది యశోదమ్మ సోఫాలో కూలబడ్తూ.

''అదేదో వాళ్ళు తెల్చుకోవాల్సిన విషయం. ఇందులో నేనేం తలదూర్చలేను'' అన్నాడు రామారావు.

''తల దూర్చననేవాడివి పెళ్ళెలా చేశావు? పిల్లకు తెలియకపోతే నచ్చచెప్పి కాపురానికి పంపించాల్సిన బాధ్యత తల్లిదీ, తండ్రిదీ, కిమ్మని కూర్చుంటే ఏమన్నట్టు?''

''మీ మనవడు దాన్ని సరిగా చూసుకుంటే అది కాపురమెందుకు చేయదు? మొగుడు తిన్నగా ఏలుకుంటే ఏ ఆడపిల్లా పుట్టింట్లో కూర్చోవాలనుకోదు'' అంది అరుంధతి.


''తిన్నగా చూడక ఏం చేశాట్ట? చోద్యం. మరెవళ్ళయినా అయితే పిల్లవాడికి ఈపాటికి మరోపెళ్ళి చేసేవాళ్ళు. వాడికేం మగమహారాజు. మీ పిల్లకాకపోతే కో అంటే కోటి మంది.''

''చేసుకోమనండి. నేనతనితో కాపురం చేయను'' అంది రేఖ.

''చూశావుటయ్యా, నీ కూతురి బరితెగించిన మాటలు. మీ అండ లేకుండానే ఆ పిల్ల ఆ అప్రాచ్యపు కూతలు కూస్తుందా? మొగుణ్ణి వదిలేస్తానని అది అంటూ వుంటే అవ్వ, ఎవరూ మాట్లాడరే?''

''బావుంది. బలవంతాన కాపురం చేయిస్తారా ఏం?''

''ఎందుకు చేయించను. చేయిస్తాను. చెమడాలెక్కదీసి చేయిస్తాను. అమ్మా! పొగరుమోతుతనంలో మీ అత్తకు తగిన దానివే.''



''ఏమిటండీ పెద్ద మాట్లాడుతున్నారు! అసల ...ురెవరు, నన్ను శాసించటానికి?'' అనడిగింది రేఖ కోపంగా.

''నీ మొగుడి నాయన్ని కన్నదాన్నే. నన్నే ...పరంటావా? అది చూస్తూ మీ నాయనా, అమ్మా మిన్నకుంటారా? అడిగే వా... ...డూ లేకపోతే ఎన్ని వేషాలయినా వేస్తారు మీరు''

''ఆ వేషాల సంగతేమిటో సరిగ్గా కనుక్కోవే, బా... ...'' అన్నాడు రాజారావు పుల్లవేస్తూ.

''ఏమిటి ఆవిడ కనుక్కునే వేషాలు?'' అడిగి... ...రేఖ రాజారావును.

''రంకు సాగితే మొగుడెందుకనీ, ఎన్ని వేషా... ...అయినా వేస్తావు నువ్వు'' అంది యశోదమ్మ మనవడిని మాట్లాడనీయకుండా.

''ఏమిటీ న్యూసెన్స్ మా ఇంటికొచ్చి, బయట... ...నడవండి'' అంది రేఖ.

యశోదమ్మ సంగతి తెలియని రేఖ పొరపాట... ...సింది. రేఖ బయటకు నడవమ నగానే విపరీతమైన ఆగ్రహమొచ్చింది ఆమెకు. ''... ...స్తానే. ఇంతలో మిమ్మల్ని వదిలి పెడ్తే నేను యశోదమ్మనే కాను. అందర్నీ పిల్చి, ... ...మ్మల్ని యాగీ చేసి కానీ కదల్ను. మొగుణ్ణి బయటకు నడవమనే బరితెగించిన ఆడ... ...న్ని నేను మరెక్కడా చూడలేదు.''

ఆ మాటలని ఆమె హాలు దాటి ఇంటి వసార... ...కి వచ్చింది.

''ఇదిగో అమ్మలూ, అయ్యలూ! ఇక్కడ గు... ...గా సంసారాలు చేసుకునే వాళ్ళు లేరా? ఈ కొంగుచాటు రామారావుకీ, వాడి బరితె... ...చిన కూతురికీ బుద్ధి చెప్పేవాళ్ళు ఎవరూలేరా? పెళ్ళి చేసి పిల్లని కాపురానికి పంపి... ...కుండా ఇంట్లో వుంచుకున్న ఆ పెద్ద మనిషికి మీరయినా వచ్చి గడ్డి పెట్టండి. మొ... ...న్ని వదిలేసి వచ్చిన ఆ పిల్లని మీరెలా భరించగలుగుతున్నారు. మీ ఇళ్ళల్లో ఆడపిల్లలు ... ...? మీరూ ఇల్లాగే చేస్తున్నారా?'' అంటూ పెద్దగా అరవసాగింది యశోదమ్మ.

ఇంటి పొరుగువాళ్ళు కాంపౌండ్‌వాల్ మీద ... ...ండి ఈ చోద్యం చూడసాగారు. రామారావుకు సిగ్గుతో ముఖం వాలిపోయింది. ఆ ... ...ముసలమ్మ తమ పరువు తీసిగాని వదలదన్న భయం పట్టుకుంది అరుంధతికి. మొ... ...డితోనూ, అత్తతోనూ నెగ్గుకొచ్చిం దికానీ, ఈ ముసలమ్మతో వేగటం కష్టమని గ్రహిం... ...ది రేఖ.

అరుంధతి వసారాలోకి వెళ్ళి, ''బామ్మగారూ ... ...లోపలికి రండి. మనం మాట్లాడు కుందాం, మా పరువు రచ్చకీడిస్తే మీకు మాత్రం ... ...చిదా!'' అంది బతిమాలుతూ.

''అట్లా అన్నావు బావుంది. నీ కూతురిక్కాస్త ... ...పెట్టు. నాతో ఎట్టా మాట్లాడాలో తెల్సుకోమను'' అంది మళ్ళీ హాల్లోకి ప్రవేశిస్తూ.

యశోదమ్మ మళ్ళీ సోఫాలో సెటిలయాక, ''... ...తీసుకుంటారు మామ్మగారూ, కాఫీనా, టీనా?'' అనడిగింది అరుంధతి ఆమెను ... ...ంతపర్చాలనే ఉద్దేశంతో.


''చూడమ్మాయి! నువ్వు మంచిదానిలా వు... ...వు. నాకు కాఫీలు గట్రా వద్దు. మంచితీర్థం కూడా మడితోగానీ పుచ్చుకోను నేను ... ...మీ మంచికే చెప్తున్నాను. పిల్లను అల్లుడి దగ్గరకు పంపించు. పిల్ల సుఖంగా కా... ...ం చేసుకుంటే కదా మీకయినా సంతోషం.''

''నిజమే మీరు చెప్పింది. మరేం చేయమంట... ...అతనికి అనుమానంట. దాన్ని బతకనివ్వడు. అదిమాత్రం ఎంతదాకా ఓపిక ప... ...ది. విధిలేని పరిస్థితుల్లోనే అది అతన్ని వదిలేసి వచ్చింది'' అంది అరుంధతి.

''పెళ్ళయిన పిల్ల అత్తింటయినా వుండాలి, మొగుడి దగ్గరయినా వుండాలి. మొగుడికి అనుమానం కలుగుతున్నదంటే అలా కలుగకుండా ప్రవర్తించాలిగానీ మొగుణ్ణి వదిలేస్తానంటే అదేమన్న మాట!''

''దానికిష్టంలేదుటండీ. దానికిష్టంలేని పని దానిచేత నేను చేయించలేను'' అన్నాడు రామారావు.

''బాగుందయ్యా. కూతురి సొమ్ము తినమరిగావు. అంతకంటే నువ్వేం చెప్తావు?''




''దాని సంపాదన నేను పైసా ముట్టను. ఆడపిల్ల సంపాదన మీద బతికే ఖర్మ నాకు పట్టలేదు.''

''పెళ్ళయిన పిల్ల తండ్రి తిండి తింటూ తండ్రి ఇంట్లో వుండటం మాకూ ఇష్టం లేదు. పిల్లదానికిష్టం లేదంటున్నారుగా. మావాడు నెలనెలా ఇంతని భరణం ఇస్తాడు. అది తిని బతకమనండి.''

''బామ్మా, నువ్వేం మాట్లాడుతున్నావో నీకు తెల్సా?'' అన్నాడు రాజారావు.

''నువ్వుండరా, కుంకా. నీ పెళ్ళాం ఎవరి కూడో తిని ఎందుకు బతకాలి? మన కెంత అప్రతిష్ఠ అది!''

''నాకెవరి భరణమూ అక్కరలేదు. నా తిండి నేనే తింటాను. నాకెవరూ పెట్టక్క ర్లేదు'' అంది రేఖ.

''నీ తిండి నువ్వు తింటే, నీ మొగుడికెవరు పెడ్తారే?'' అనడిగింది ముసలమ్మ.

''నా మొగుడికి భరణం నేనే ఇస్తాను. ప్రతి నెలా మూడు వేలు నేనే ఇస్తాను. వచ్చి తీసుకెళ్ళి పొమ్మనండి''

''అమ్మో. అహంకారానికేం తక్కువ లేదు. కబుర్లు చెప్పగానే సరిపోదు.''

యశోదమ్మ ఆ మాట అనగానే, రేఖ విసవిసా తన గదిలోకిపోయి, మూడు వేలు తెచ్చి ముసలమ్మ చేతిలో పెట్టి, ''ఇంక వెళ్ళండి. నేనిచ్చే భరణం తిని బతకమనండి మా ఆయన్ని'' అంది.

''సంతోషం. ఇవాల్టికి వదిలేసి వెళ్తున్నాను. మనసు కుదుటపర్చుకుని మొగుడితో కాపురం చేసుకో. నీ మంచికే చెప్తున్నాను. వాడు మొగమహారాజు. మరోది ఎవత్తైనా వచ్చి వాణ్ణి కళ్ళకద్దుకు చేసుకుంటుంది'' అంది లేస్తూ.

మనవడూ, బామ్మా వెళ్ళిపోతూంటే ఆశ్చర్యంగా చూస్తూండిపోయారు రామారావు దంపతులు, రేఖ.

''నీకర్థమైంది కదా నాన్నా. అతనికి కావల్సింది నేను కాదు, నా డబ్బు'' అంది రేఖ.

వీధిలోకి వెళ్ళాక అడిగాడు మగమహారాజు బామ్మని ''ఇదేం బేరం చేశావే బామ్మా. దాని జీతం పది వేలయినా వుంటుంది. కనీసం సగమయినా రాబట్టకపో యావు కదే'' అని.

''భరణం అంతకంటే ఎవరిస్తారోయ్. సర్లే. ఇందులో ఓ వెయ్యి నేను వుంచుకుం టున్నాను. ఎప్పటినుండో బామ్మకు బట్టలు కొనలేదని ఇదయిపోతున్నావుగా. నీ మొదటి నెల భరణంలో బామ్మకు బట్టలు కొనిపెట్టాననుకో'' అంటూ రెండు వేలు తీసి అతని చేతిలో పెట్టింది.

''ఇది దుర్మార్గమే బామ్మా. నాకు రావల్సిందాంట్లో మూడోవంతు కాజేసి నువ్వు బాగుపడవు'' అన్నాడు రాజారావు.

''నువ్వు సంపాదించింది కాదు గదరా, వాజెమ్మా. నా నోటి నైపుణ్యంతో సంపా దించి పెట్టాను. వకీలుకయితే ఫీజులిచ్చుకోవూ? పెళ్ళాం భరణం తిని బతికే చవట వెధవ్వి. ఇంక మాట్లాడకు. నాకే సిగ్గేస్తుంది.''

బామ్మ మిగతా డబ్బు ఇవ్వదని అర్థమైపోయింది మగమహారాజుకి. 'భరణ'మన్నా, మరేమన్నా డబ్బు విషయంలో సిగ్గుపడాల్సిందేమీ లేదని అతనికెప్పటి నుండో వున్న అభిప్రాయం. తండ్రి ఉద్యోగం చేస్తున్నందుకూ అతను సిగ్గుపడలేదు.

''లంచం పుచ్చుకుంటావుటయ్యా'' అని ఆఫీసరు అడిగినందుకూ అతను సిగ్గుప డలేదు. సిగ్గూ ఎగ్గూ లేకుండా సంపాదిం చేదే డబ్బు అని అతని నమ్మకం. ఎటొచ్చీ, మరింత భార్య నుండి గుంజలే కపోయిందే అన్నదే అతని దుగ్ధ.

బామ్మ సంతోషంగానూ, మగమహా రాజు విచారంగానూ ఇంటితోవ పట్టారు.

**-వచ్చేవారం భరణం**